RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 296 పేజీలు - 08 గురువారం 18 సెప్టెంబర్ 2025

## అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం: పొన్నం ప్రభాకర్

**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 17:** తెలంగాణ ఉద్యమం అనేది నీళ్ళు, నిధులు, నియామకాలు, ప్రత్యేక్య రాష్ట్రం కోసం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజల ఆకాంక్షలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ లో జాతీయ జెండాను పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. అనంతరం బైరాన్ పల్లి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. 1948 ఆగస్టు 27న వందలాది మంది అసువులు బాసిన అమరులకు నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు, తెలంగాణ అమరవీరులకు జోహార్లు అని అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ హైమవతి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, సిపి అనురాధ, ఇతర అధికారులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విలీనం సందర్భంగా సిద్దిపేట జిల్లా వీర బైరాన్ పల్లి అమరవీరుల స్థూపం, చారిత్రాత్మక బురుజు వద్ద ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, పూజల హరికృష్ణ, ఇతర ముఖ్య నేతలతో కలిసి అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది.

# సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

**పబ్లిక్ గార్డెన్స్ లో జరిగిన ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి**

**తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర అపూర్వమన్న సీఎం**

**అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వెల్లడి**

**రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్న సీఎం**



**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 17:**పజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం. మిగతాది 2లో...




# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

## పాక్ అణుబెదరింపులకు లొంగేది లేదు

**ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం**

**మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ**

**తొలి అక్షరం/భోపాల్, సెప్టెంబర్ 17 :**నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు. మిగతాది 2లో...



# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా..

**అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు**

**తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కెటిఆర్**

**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 17:** తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు.

మిగతా 2లో...



# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...


**'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం**

**పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లన్న**

**అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం**

**ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం**

2లో.





# భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

## తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్



**దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం**

**నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్**

**ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం**

**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 17:**నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం.

మిగతాది 2లో...

## 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల

# పెట్టుబడులు

**చంద్రబాబు కృషి వల్లనేపెట్టుబడుల రాక**

**యూకే బిజినెస్ ఫోరమ్ కార్యక్రమంలో లోకేశ్**



**తొలి అక్షరం/లండన్,సెప్టెంబర్17:** స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను చేతల్లో చూపిస్తున్నామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యూకేలో బిజినెస్ ఫోరమ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం చంద్రబాబు వల్లే 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. మిగతా2లో...



## తెలంగాణ చరిత్రను బిజెపి

# వక్రీకరిస్తోంది: కవిత

**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 17:** తెలంగాణ చరిత్రను బిజెపి వక్రీకరిస్తోందని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో విలీన దినోత్సవంలో భాగంగా జాతీయ జెండాను ఎంఎల్‌సి కవిత ఆవిష్కరించారు.కవిత మీడియాతో మాట్లాడారు. 17 తెలంగాణ విలీన దినోత్సవమేనని స్పష్టం చేశారు. ఫెడరల్ స్ఫూర్తికి ఎప్పటికీ బిజెపి వ్యతిరేకం కాదని, మతవిద్వేషాలను బిజెపి రెచ్చగొడుతోందని విమర్శించారు. తెలంగాణ విలీనంలో కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీపై ప్రేమ లేకపోతే దుష్ప్రచారం ఆపాలని బిజెపి నేతలకు చురకలంటించారు. కేంద్రానికి సీఎం లేఖ రాయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో విమోచన దినోత్సవాలు బిజెపి వాళ్లు చేశారా? అని ప్రశ్నించారు.

# భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు-న్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సింధూర్ ముగియలేదు. ఇప్పుడు చిన్న పాజ్ మాత్రమే. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్ముకశ్మీర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చామని గర్వాన్ని వ్యక్తం చేశారు.




మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు పల్లెలపై పడి దోచుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాలపై పడి హత్యలు, అత్యాచారాలు చేశారన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో ముక్తి దివస్ చేసుకుంటే.. ఇక్కడెందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. పేర్లు మార్చి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు వేడుకలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మజ్లిస్‌కు భయపడి చరిత్రను కనుమరుగు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. ఆపరేషన్ పోలోతో సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌కు విముక్తి కల్పించారని వివరించారు. నిజాం నిరంకుశ పాలన తలచుకుంటే ప్రజల రక్తం మరుగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఉర్దూను ప్రజలపై రుద్దేందుకు నిజాం ప్రయత్నించారన్నారు. బలవంతపు మతమార్పిడులు చేశారని.. మతం మారని వారికి ఎక్కువ పన్నులు వేసి ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఓటు- బ్యాంకు రాజకీయాలతో రాష్ట్ర పాలకులు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు-లో రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు.

# సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకుట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారుస్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతాం. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. వీటిని అరికట్టడంలో మన పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. డిసెంబర్ 9న రాష్ట్ర ప్రజలకు దీన్ని అందిస్తాం. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే ఉద్దేశంతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. దీంతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు కూడా అభివృద్ధి సూచిక కానుంది. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు.. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం.. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ మన జీవన విధానం.. ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది.. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్దలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి.. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరోమైలు రాయి.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్బంధంలోకి జారి పోయిన తీరు గడచిన పదేళ్లలో మనం చూశాం.. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం అని అన్నారు. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం.. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు.. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం.. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం.. తప్పులుంటే దిద్దుకుంటు-న్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం అని సిఎం రేవంత్ వివరించారు. అలాగే అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ- పడాలన్న తపనతో పని చేస్తున్నాం.. ప్రతి పేదవాడి మొఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగ రాస్తున్నాం.. ఏడు దశాబ్దాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మా ప్రభుత్వ ప్రథామిక ఎజెండా.. అభివృద్ధిలోనే కాదు... స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా ఉంటు-ంది.. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం.. గొప్ప విజన్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం.. భవిష్యత్ లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి.. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నోవేషన్ కు పెద్దపీట వేస్తున్నాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, తెలంగాణ రైజింగ్ 2047 రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు అమరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా..



(మొదటి పేజీ తరువాయి)

మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళులర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచి మొదలు పెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాళ్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా మా విద్యార్థి తమ్ముళ్లు, చెల్లెళ్లు పోరాడుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 పోస్టుల భర్తీలో విఫలమైంది. ఈ క్రమంలో దిక్కుతోచక రౌండ్ టేబుల్ సమావేశం పెట్టు-కుంటే నియంతృత్వ పోకడలతో విద్యార్థులతో అరెస్టు చేస్తున్న దుర్మార్గమైన వ్యవస్థ మన కళ్ల ముందున్నది. రైతులు ఇవాళ అల్లాడిపోతుంటే వారిని పట్టించుకోకుండా ఒలింపిక్స్ గురించి మాట్లాడుకుంటున్న ఒక నీతిమాలిన ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్నది. గతంలో ప్రభుత్వంలో కూడా ఈ విధంగానే పిలిచాం. ఆ రోజు జెండా ఎగురవేశాం.. ఇవాళ కూడా జెండా ఎగురవేశాం. ఆనాటి పోరాట యోధుల త్యాగాల సాక్షిగా తెలంగాణ బిడ్డలు మరోసారి పోరాటం చేయవలసిన అవసరం ఉన్నది అని కేటీఆర్ గుర్తు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు కెఆర్ సురేశ్ రెడ్డి, మధుసూధనాయారి, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్ తదితర పలువురు నేతలు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

## 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం

## పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లన్న

## అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం

## ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం

**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 17:**తెలంగాణ రాజకీయ యవనికపై మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించారు. 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ) పేరుతో తమ పార్టీని ప్రజల ముందుకు తీసుకొచ్చినట్టు ఆయన అధికారికంగా ప్రకటించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న తాజ్ కృష్ణా హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను కూడా తీన్మార్ మల్లన్న ఆవిష్కరించారు. ఎరుపు, ఆకుపచ్చ రంగుల కలయికతో ఈ జెండాను రూపొందించారు. పార్టీ స్థాపనతో పాటు, కీలకమైన రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఆయన ప్రకటించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా తీన్మార్ మల్లన్న బాధ్యతలు చేపట్టనున్నారు. పార్టీ కార్యకలాపాలను ముందుకు నడిపించేందుకు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మాదం రజినీ కుమార్ యాదవ్, సూదగాని హరిశంకర్ గౌడ్‌లను నియమించారు. అలాగే, పార్టీ ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం కల్పించారు. వట్టే జానయ్య యాదవ్, సంగెం సూర్యారావు, పల్లెబోయిన అశోక్ యాదవ్, జ్యోతి పండల్‌లను ప్రధాన కార్యదర్శులుగా నియమిస్తున్నట్టు మల్లన్న వెల్లడించారు. త్వరలోనే పార్టీలో యువతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. మిగిలిన విభాగాలకు సంబంధించిన కార్యవర్గాలను కూడా త్వరలోనే ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

(మొదటి పేజీ తరువాయి)

దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.

# ఆరోగ్యశ్రీని నిలిపి వేయడం తగదు

## గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పడే ఎందుకు

## పేదలకు వైద్యం ఆపడం సరికాదు

## ప్రైవేట్ ఆస్పత్రులకు మంత్రులు దామోదర,పొన్నం సూచన

**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 17:**రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను యథాతథంగా కొనసాగించాలని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్‌ను తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కోరారు. గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడు ఎందుకు చేయాల్సి వస్తోందని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో నెలకు రూ.50కోట్లు కూడా రిలీజ్ అవ్వలేదు. మేం రూ.100 కోట్లు- ఇచ్చేందుకు అంగీకారం తెలిపాం. ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో లేకపోవడంతో మేం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు- చేసుకుంటున్నాం. ప్రజలకు ఆరోగ్య సేవలో ఎలాంటి అంతరాయం కలగదని దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్ధరించాలని ప్రైవేటు-హాస్పిటల్ యాజమాన్యాలకు మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య శ్రీ నిలిపి వేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ ఉచిత పరిమితి రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచడంతో పాటు- ప్రైవేటు- ఆసుపత్రులకు రూ.1,779 కోట్లు- చెల్లించినట్లు- తెలిపారు. 2014-23 నవంబర్ వరకు సగటు-న నెలకు రూ.57 కోట్ల చెల్లించగా 2023 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ వరకు సగటు-న రూ.75 కోట్లు- చెల్లించినట్లు- చెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపు లు జరుపుతున్నారని, ఇప్పటికే రూ.10 0 కోట్లు- విడుదల చేసినట్లు- చెప్పారు. పెండింగ్ డబ్బులు విడతల వారిగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినందున.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యా లను కోరారు.

# 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో ఏపీ రూపురేఖలు మారిపోతాయన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రతిబంధకంగా ఉన్న నిబంధనలను సవరిస్తున్నట్లు- వివరించారు. భారతదేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఆర్సెలార్ మిత్తల్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు- చేయబోతోంది. నవంబర్‌లో దీని నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. దేశంలో అతిపెద్ద డేటా సెంటర్ త్వరలో విశాఖపట్నానికి రాబోతోంది. టీసీఎస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు మేం ఎకరా 99 పైసలకే భూములు ఇచ్చాం. మా వద్ద కొత్తతరం యువ నాయకత్వం ఉంది. మొత్తం శాసనసభలో 50 శాతం తొలిసారి గెలిచినవారున్నారు. మంత్రివర్గంలోని 25 మందిలో 17 మంది కొత్తవారే. వారందరికీ స్టార్టప్ మైండ్‌సెట్ ఉంది. ఆంధ్రప్రదేశ్ ఒక స్టార్టప్ స్టేట్. మేమంతా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న తపన, పట్టుదలతో పనిచేస్తున్నాం అన్నారు. దక్షిణాసియాలో తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రాబోతోంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీని ద్వారా అమరావతిలో అద్భుతమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు- కాబోతోంది. విశాఖలో డేటా సిటీ- నిర్మాణం వల్ల అక్కడ కేబుల్స్ ల్యాండ్ అవుతాయి. ముంబయి కన్నా రెట్టింపు సామర్థంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్స్ విశాఖకు రాబోతున్నాయి. రాబోయే మూడేళ్లలో అవి పూర్తవుతాయి. ఇది ఆరంభం మాత్రమే.. ఇంకా ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలతో చర్చలు జరుపుతున్నామని లోకేశ్ వివరించారు

# పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం: రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 17:** విద్యావిధానంలో సమూల మార్పులు, ప్రక్షాలళనకు నిర్ణయం తీసుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యా విధానంలో మార్పులతో పాటు పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. తెలంగాణ నూతన విద్యా విధానంపై సిఎం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సిఎం మీడియాతో మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం అని అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదని తెలియజేశారు. ఏటా లక్షా 10 వేల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు వస్తున్నారని, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లతో 15 శాతం మందికే ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు.విద్యాశాఖ కు రూ. 21 వేల కోట్లు కేటాయిస్తే.. 98 శాతం జీతాలకే పోతోందని, విద్యా విధానంలో మార్పులు తీసుకురావడమే తన ధ్యేయం అని పేర్కొన్నారు. 73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే తన లక్ష్యం అని దేశ విద్యా విధానాన్ని మార్చేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలని అధికారులకు సూచించారు. పాఠశాల విద్యలో లోపాలున్నాయని, విద్యా అంశంలో రాజకీయ ఇబ్బందులు ఎదుర్కోవడానికి సిద్ధం అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.

# త్వరలో అందుబాటులోకి 100 పడకల ఆసుపత్రి

● షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

● మెగా హెల్త్ క్యాంప్‌ను షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభం





**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 17:** ప్రజలను దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీలో నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని త్వరలోనే అందుబాటులోకి తెస్తామని అన్నారు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్...షాద్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.అనంతరం హాస్పిటల్ లో ఉన్న డాక్టర్లు,రోగులు, రోగుల బంధువులతో వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు.హాస్పిటల్ కి ప్రతిరోజూ వస్తున్న ఒపీలు,రెఫరల్ కేసులు, ప్రతి నెలలో జరుగుతున్న గర్భిణీ ప్రసూతి వివరాలు తదితర వాటిపై హాస్పిటల్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకోవడం జరిగింది.అనంతరం షాద్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశంలో పాల్గొని ఆసుపత్రి అభివృద్ధి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సదుపాయాల కల్పనకై 5.31 కోట్లు మంజూరికై ప్రతిపాదనలు పంపామని తెలిపారు. త్వరలో 100 పడకల ఆసుపత్రినీ అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, తహశీల్దార్ నాగయ్య, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ విజయలక్ష్మి, ఆసుపత్రి సూపరింటెండెంట్ విష్ణు వర్ధన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వం, మండల అధ్యక్షులు కృష్ణా రెడ్డి, ఖదీర్, సర్వర్ పాషా, మహ్మద్ ఇబ్రహీం, శ్రీనివాస్ రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం



**తొలి అక్షరం:యాదాద్రి, వలిగొండ, బ్యూరో, సెప్టెంబర్, 17:** తెలంగాణ విమోచన దినోత్సవం, గౌరవప్రసాద్ నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు సందర్భంగా సేవా పక్షం మండల కన్వీనర్ కందుల తానేష, కో కన్వీనర్లు మందుల లక్ష్మి, పల్లెర్ల నరసింహ ల ఆధ్వర్యంలో వలిగొండ పట్టణంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు జాతీయ పతాకావిష్కరణ, మరియు మోడీ గారి పుట్టినరోజు సందర్భంగా ప్రధాన కూడలిలలో, ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రజాకారుల కబంధ హస్తాల నుండి తెలంగాణకు నిజమైన విముక్తి సెప్టెంబర్ 17వ తేదీన జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా గౌరవ ప్రధానమంత్రి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని, రానున్న రోజుల్లో వారి నాయకత్వంలో భారతదేశం మరింత అభివృద్ధి చెందాలని ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సిఎన్ రెడ్డి, ఏలే చంద్రశేఖర్, బందారపు లింగస్వామి, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, బంధారపు రాములు, శిలోజు శ్రీరాములు, బచ్చు శ్రీనివాస్, ఎలిమినేటి వెంకటేశం, పాక పుల్లయ్య , మైసొల్ల రామనర్స్, బిక్షం, మండల పదాధికారులు లోడే లింగస్వామి గౌడ్, దయాకర్, నాగరాజు, వెంకటేశం ,రంజిత్ రెడ్డి, రామచంద్రు, అంజమ్మ, మచ్చగిరి, మహేష్, నరేందర్ రెడ్డి వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# నిరంతర ప్రజా సేవకుడు, షాద్ నగర్ భవిష్యత్తు రవీందర్ యాదవ్

● కొందుర్గులో ఘనంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వై.రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలు

● కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 17:** బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కేశంపేట మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నేతలు కొందుర్గు మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో రవీందర్ యాదవ్ ఉన్నత పదవులు పొంది ప్రజా సంక్షేమంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. రాజకీయ నాయకుడిగా ఆయన పోషించే పాత్ర ఆదర్శనీయమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, రాజ రామేశ్వర్ రెడ్డి, దర్గా రామచంద్రయ్య, రెడ్డి నర్సింలు, గోపాల్, మాణయ్య, రాములు, అబ్దుల్ కలాం, యాదగిరి, శంకర్, లక్ష్మణ్, యాదయ్య, శ్రీకాంత్, వేణు, సచిన్, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నెక్కొండలోని ప్రాథమిక పాఠశాలలో టీషర్ట్స్ బహుకరణ

● దాతృత్వం చాటిన చందా శోభారాణి




**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో టీచర్ల బహుకరణ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల హెడ్ మాస్టర్ జాన్ నాయక్ , ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి భూక్య రవికుమార్ మరియు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రంగారావు పాల్గొన్నారు. నెక్కొండ మండలంలోని అప్పలరావుపేట ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న చందా శోభారాణి, తన సొంత డబ్బులతో 80 మంది విద్యార్థులకు ఉచితంగా టీషర్ట్స్ అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. జాన్ నాయక్ మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని పిల్లలు మరియు నిరుపేద విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. తర్వాత ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ఎంతో మందికి స్ఫూర్తినిస్తాయని, ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు చందా శోభారాణి ఇలాంటి వారు దాతృత్వంతో ముందుకు రావడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ టీషర్ట్స్ బహుకరణ కార్యక్రమంలో ఎం ఈ ఓ రవికుమార్, స్థానిక కాం ప్లెక్స్ హెడ్మాస్టర్ ఎం .రంగారావు , ఏ ఏ బి సి చైర్మన్ వినోద మరియు పాఠశాల ఉపాధ్యాయులు బిక్షపతి, భారతి, మాలతి, కుమార్, భద్రు, రాజేందర్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

● మాంకాల యాదగిరి, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 17:** వరంగల్ జిల్లా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువ సంఘం (1033/77) యొక్క కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా ఉపాధ్యక్షులు మాదారపు మాణిక్యం, అధ్యక్షతన చెన్నారావుపేట్ మండల కేంద్రం లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాంకాల యాదగిరి హాజరై మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం యొక్క 49వ, ఆవిర్భావ దినోత్సవాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ( వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్) పరిధిలో ఈనెల 21వ, తేదీన హనుమకొండ లో జరిగే ఆవిర్భావ దినోత్సవానికి ఆయా జిల్లాలోని గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర శాఖ ప్రతినిధులు హాజరై విజయ విజయవంతం చేయాలని, ఆయా శాఖలో అనేక ఉత్తమ సేవలు అందించిన సభ్యులకు సన్మానం, ప్రతిభ పురస్కారాలు ఉంటాయి, కావున ఆయా జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు తగిన సమాచారం అందించాలని, అన్ని గ్రామ శాఖల ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు, మండల శాఖల,జిల్లా శాఖల ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు, నీలిరంగు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం 1033/77 రిజిస్ట్రేషన్ నెంబర్ గల జెండా ఆవిష్కరణ చేసుకొని, హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే కార్యక్రమంలో పాల్గొనాలన్నారు, ఇంకా ఈ కార్యక్రమంలో మానవ హక్కుల ఫోరం నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు నర్మెట్ట యాదగిరి, డివిజన్ కన్వీనర్ సాధు నర్సింగరావు, మానవ హక్కుల పోరం మండల అదక్షురాలు గంగిడి కవిత, మండల సమైక్య అధ్యక్షురాలు దొడ్డ వెంకటలక్ష్మి, కోశాధికారి మేడి మాధవి, మానవ హక్కుల ఫోరం మండల కన్వీనర్ చింత మంజుల,చెక్క సుజాత,పుప్పాల రజిత,సురేందర్, సురేష్, విజేందర్,ఉమ, బొమ్మ కంటి రాజు ,మంద చిన్ని, మంద విజయ్,మొలుగురి స్వామి,మంద శ్వామి,తుమ్మలపల్లి అనిల్ లు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీమద్ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు

● విరాట్ విశ్వకర్మ మండల అధ్యక్షులు రామడుగు శ్రీనివాస్



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో విరాట్ విశ్వకర్మ జయంతి పురస్కరించుకొని, వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని విరాట్ విశ్వకర్మ మండల అధ్యక్షులు రామడుగు శ్రీనివాస్ సమక్షంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయమున గుడి ఆవరణంలో వేద పండితులచే విశ్వకర్మ భగవానుని పూజలు నిర్వహించారు..విరాట్ విశ్వకర్మ భగవానుని చిత్రపటానికి పూలమాలలు వేసి పండ్లు స్వీట్లు పంచిపెట్టారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న అధ్యక్షులు రామడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ విశ్వకర్మలు సుభిక్షంగా పనులు కల్పించాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా మండల కోశాధికారి శ్రీమంతుల రాజేష్, నెక్కొండ టౌన్ సభ్యులు బెజ్జంకి శ్రీనివాస చారి ,పత్తిపాక లింగాచారి, నెక్కొండ మండల కేంద్రంలో గ్రామాల అధ్యక్షులు సభ్యులు శ్రీమంతుల రంజిత్, కాసుల రాజనారాయణ చారి, శ్రీరామోజు బ్రహ్మయ్య, రాగి బ్రహ్మచారి ,రాచకొండ వెంకన్న, రాళ్ల బండి రమేష్, మారోజు మురళి చారి, మారోజు శ్రీనివాస్, ముత్తోజి లింగమూర్తి, బొమ్మనపల్లి వీర బ్రహ్మచారి, నర్సింగోజువెంకన్న , ,మియాపురం బిక్షపతి ,శ్రీమంతుల బ్రహ్మచారి ,శ్రీమంతుల మహేశ్వర్ ,తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీలకు రెడ్లవాడ విద్యార్థులు ఎంపిక



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని రెడ్లవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెజుగం సురేష్ తెలిపారు. పాఠశాలకు చెందిన 9వ, తరగతి విద్యార్థి భూక్య నిహారిక ,పదవతరగతి విద్యార్థి మాలోతు సంతోష్ వరంగల్ లోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన ఆటియా పాటియా క్రీడలో రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి, జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. మహారాష్ట్రలోని మల్కాపూర్ లో ఈనెల 19 నుండి విద్యార్థులు పాల్గొంటారన్నారు. పాఠశాలలో బుధవారం విద్యార్థులను ,పిఈటి సతీష్ ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## బాధితుల కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్లు తిరుపతి రెడ్డి






**పెద్దవంగర సెప్టెంబర్ 17(తొలి అక్షరం):** మండలంలోని పోచారం గ్రామం బద్రు తండా నివాసం మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడిని పరామర్శించిన తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి. మండలం ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ సీతారాం నాయక్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకుని వారిని పరామర్శించారు.ఈ కార్యక్రమం లొ తొర్రూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ నాయక్, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు దుంపలా శ్యామ్, పొడిశెట్టి సైదులు, బానోత్ శంకర్, గోపాల్. అశోక్. వెంకన్న. సదానందం. రాజారామ్. బాసు. సోమనాయక్. ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికలు



**తొలి అక్షరం/పాపన్నపేట, సెప్టెంబర్ 17:** మండల కేంద్రమైన పాపన్నపేట లో మెదక్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికలు నిర్వహించారు. వీటిని పాపన్నపేట కాంప్లెక్స్ హెచ్ఎం మహేశ్వర్ ప్రారంభించారు. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి కబడ్డీ క్రీడాకారులు హాజరయ్యారు. ఈ పోటీలలో బాల బాలికలను 12 మందేసి చొప్పున 24 మందినీ ఎంపిక చేశారు. వీరు ఈ నెల 25 నుండి నిజామాబాద్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ ఎంపిక కార్యక్రమంలో కబడ్డీఅసోషియేషన్ కార్యదర్శి రమేష్ , ఉపాధ్యక్షులు కుమార్ , జాయింట్ సెక్రెటరీ శ్రీకాంత్ ,రాజా గౌడ్ ,శశికుమార్ రవి ,కోశాధికారి పి.రవి మధు , ఆంజనేయులు,శ్రీను ,రేణుక ,లాజర్ , గీత ,మీనాలు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**తొలి అక్షరం/హనుమకొండ, సెప్టెంబర్ 17 :** హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం 60వ డివిజన్ పరిధి వడ్డేపల్లి లో ఏ.ఈ నరేందర్ రాజు, మాజీ కార్పొరేటర్ ఎనుకొంటి నాగరాజు, డివిజన్ అధ్యక్షుడు ఎనుకొంటి పున్నంచందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుస్స నవీన్ కుమార్ లు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన కందికొండ మహేశ్వరి ఇంటి నిర్మాణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిచేకూర్చేందుకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే కృషి చేస్తున్నారు. ఇండ్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం విడతల వారీగా రూ.5 లక్షలు లబ్దిదారుల అకౌంట్లలో జమచేస్తుందని అన్నారు. ఇండ్లు మంజూరు అయిన లబ్దిదారులు ఇండ్ల నిర్మాణం పనులను ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ హరినాథ్, బిల్ కలెక్టర్ అజయ్ కుమార్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు గన్నబోయిన శ్వేత, కాంగ్రెస్ నాయకులు జనగాం శ్రీనివాస్, బోడ ప్రసాద్, మట్టేపల్లి కమల్, ఎండి సాజిద్, మిడిదొడ్డి శేఖర్, పిట్టల వంశీ, గన్నబోయిన గణేష్, శేషు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ విమోచన దినం

తొలి అక్షరం :యాదాద్రి, వలిగొండ, సెప్టెంబర్, 17: విమోచన దినోత్సవంతోపాటు, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలను, ఘనంగా నిర్వహించారు. ఏల చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ, భారతదేశంలో తెలంగాణను సర్దార్ వల్లభాయ్ పటేల్, ఆపరేషన్ పోలో, భాగంగా ఏడవ నిజాం రాజుని లొంగదీసుకుని భారతదేశంలో విలీనం జరపడం జరిగిందని, నిజాం రాజు అరాచకాలను, అతను చేసిన వ్యతిరేక పనులను ప్రజలకు వివరించారు ఆ రజాకారుల పాలన విముక్తినే సెప్టెంబర్ 17 అని తెలియజేశారు. పండ్లని ప్రధాన కోడళ్ళు పంపిణీ చేయడం జరిగింది.పార్టీ నాయకులు, బోల సుదర్శన్, కందుల తానేష్, బచ్చు శ్రీనివాస్, రామ్ నర్సు, సిఎన్ రెడ్డి మందుల నాగరాజు, లోడ లింగస్వామి, రంజిత్ రెడ్డి, మత్స్యగిరి, వివిధ భూత అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరమ్మ సెంటర్లో పొట్లపల్లి వీరస్వామి పుట్టినరోజు వేడుకలు



తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 17:వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన పొట్లపల్లి వీరస్వామి పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఈదునూరి సాయికృష్ణ,ఎల్ఐసి వీరన్న, తాటి పాముల వెంకన్న, నేతుల సారంగపాణి, రామరపు లింగయ్య,తాళ్లపల్లి భాస్కర్ గౌడ్, తాళ్లపల్లి చెన్నకేశవ గౌడ్,డీసెంట్ టైలర్ వెంకన్న,గంద్రకోటి చెన్నకేశవ యాదవ్, గడ్డం శ్రీనివాస్ గౌడ్, చల్లా మాధవరెడ్డి,చల్లా యాకుబ్ రెడ్డి, ఫోనిక్స్ స్టైల్ టైలర్ రమేష్ నాయక్, మూసిన సారయ్య గౌడ్, చల్లా రామిరెడ్డి, జనార్ధన్ సార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన టిఆర్ఎస్ నాయకులు



తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 17:వెల్లంకి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు ఈపూరి సత్యనారాయణ తేదీ .10. 09 .2025 రోజున మరణించడం జరిగింది. ఈ విషయం తెలిసిన గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు నగదు ?10,000 రూపాయలు, అలాగే టిఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు ఎడ్ల నరేందర్ రెడ్డి 5000 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ సత్యనారాయణ మరణం వారి కుటుంబ సభ్యులకు తీరని శోకమని,వారి కుటుంబానికి ఎల్లవేళలా సహాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పున్న వెంకటేశం,పిట్ట మహేందర్రెడ్డి మరియు ఈడెం శ్రీనివాస్, గంజి రంగయ్య, అంకం పాండు, ఈపూరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం



తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 17: ప్రధాని నరేంద్ర మోడీ గడిచిన 11 సంవత్సరాలుగా భారతదేశ ప్రధానిగా ప్రపంచంలోనే అత్యున్నతమైన గ్లోబల్ లీడర్ గా పేరు సంపాదించి భారత దేశ కీర్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయుడు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్థానిక షాద్నగర్ పట్టణంలోని శివ మారుతి ఆలయంలో మోడీ పేరు మీద అర్చన మరియు పూజా కార్యక్రమాలు నిర్వహించిన బిజెపి నాయకులు మఠం ఋషికేష్, మల్చలం మురళి, హరి భూషణ్, నరసింహ తదితరులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మార్కెట్ యార్డ్‌లో కొత్త మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 17:వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నెక్కొండ నందు కొత్త మక్కలు మరియు కొత్తగా పత్తి వేలం పాటలు రావుల హరీష్ రెడ్డి చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించడం. జరిగింది. రావుల హరీష్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ లో ప్రతి రోజు ఉదయం 11 గంటలకు వేలం పాటలు జరుగును. రైతు సోదరులు సకాలంలో నాణ్యమైన సరుకులు ఎండబెట్టుకొని, సుభ్రపరుసుకొని తీసుకొని వచ్చినట్లయితే మంచి ధర వచ్చునని చెప్పినారు. రైతులు ఎవరు కూడా దానాధర్మలు చేయకూడదని, వేలం పాటలు కాగానే వెంటనే కంటలు పెట్టి పంపడం జరుగుతుందని తెలియజేసినారు.ఇట్టి కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీ ఎడ్ల నరేష్ రెడ్డి సభ్యులు ఎండి ఖాలీల్ సమ్మెట శ్రీనివాస్ జమ్ముల సోమయ్య, కొత్తపల్లి రత్నం, దొడ్డ విజయ్, రైతు సోదరులు వ్యాపారస్తులు. మరియు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక కార్యక్రమంలో గర్దాసు విక్రమ్ పాల్గొనడం అభినందనీయం

**యువ నాయకుడు గర్దాసు విక్రమ్ కి అవకాశం కల్పిస్తా ఆశీర్వదించండి**

**పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**








తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 17:రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గర్దాస్ విక్రమ్ జన్మదిన వేడుకలను ఇంద్రపాలనగరం గ్రామంలో నిర్వహించగా పుట్టినరోజు వేడుకలకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అనంతరం గ్రామంలోని నిరుపేదలకు బట్టల పంపిణీ చేయడం జరిగింది స్కూల్ విద్యార్థులకు బెల్టులు షూ తదితర సామాగ్రిని అందజేయడం జరిగింది అనంతరం స్థానిక మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ గ్రామంలో సామాజిక కార్యక్రమాలు చేయడం చాలా గొప్ప విషయమని విద్య వైద్యం గురించి ఆలోచించడం చాలా గొప్ప విషయమని తెలిపినారు యువ నాయకుడికి రాబోయే రోజుల్లో అవకాశం కల్పిస్తా తప్పకుండా ఆశీర్వదించాలని తెలిపినారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీపీ నీల దయాకర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు బందెల రాములు కంభంపాటి శ్రీనివాస్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం తెలంగాణ ఉద్యమ నాయకులు ఎస్కే చాంద్ సార్ మందడి సాగర్ రెడ్డి మాజీ సర్పంచ్ కోళ్ల స్వామి నాయకులు బత్తుల వెంకన్న కోళ్ల కిషన్ ఎడ్ల నరేందర్ రెడ్డి రవ్వ నరసింహ రాస వెంకటేశ్వర్లు ఆవుల నరేందర్ జెట్టి శివప్రసాద్ ఆవుల శ్రీధర్ బండ శ్రీనివాస్ రెడ్డి రాస వెంకటేశ్వర్లు ముక్కామల నరేందర్ గంగుల రాఘవరెడ్డి గర్దాస్ కరుణాకర్ సింగన బోయిన దశరథ సత్యనారాయణ మోసబ్ అంజాద్ శ్రీకాంత్ శ్రీను సాయి సైదులు సురేష్ మహేష్ శేఖర్ బాబు నరేష్ సాయి నాగరాజు స్వామి పాల్గొనడం జరిగింది

# డిస్టిక్ లెవెల్ కుంగ్ ఫు కరాటే టోర్నమెంట్లో అత్యంత ప్రతిభ కనపరిచిన ఆక్ఫర్డ్ హై స్కూల్ విద్యార్థులు

**ఆక్స్ఫర్డ్ హైస్కూల్ కరస్పాండెంట్ మహ్మద్ రిజ్వాన్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం**





తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 17: సెప్టెంబర్ 14 వ తేదీన మాస్టర్ బాలరాజు మాస్టర్ ఆధ్వర్యంలో డిస్టిక్ లెవెల్ కుంగ్ ఫు కరాటే టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి బహుమతి గోల్డ్ మెడల్ పురా?న్, జునైనా, అజ్మ, అప్స బహుమతులు కైవసం చేసుకున్న సందర్భంగా షాద్ నగర్ ఆక్స్ఫర్డ్ హైస్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ రిజ్వాన్ వారి చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం బాలరాజ్ మాస్టర్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఈ కుంగ్ ఫు కరాటే పోటీలలో పాల్గొని అద్భుతమైన ప్రతిభను కనబరిచారని ఆత్మస్థైర్యం, శారీరక పట్టుత్వం, మానసిక ప్రశాంతతకు ఈ విద్యలు నేర్చుకోవడం విద్యార్థులకు అత్యంత అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ పవర్ కుంగ్ ఫు బాలరాజ్ మాస్టర్, మాస్టర్ నంది అవార్డు గ్రహీత అహ్మద్ ఖాన్ ( బ్రూస్ లీ ),కుంగ్ ఫు విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం సంబరాలు



తొలి అక్షరం, ములుగు సెప్టెంబర్ 17 :బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. అనంతరం మంత్రి అసెట్స్ డిస్ట్రిబ్యూషన్ చేశారు.ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డీఓ వెంకటేష్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాలకు ప్రతిరూపం.. అమరవీరుల స్తూపం..

- తెలంగాణ అమరవీరుల స్థూపానికి శంకుస్థాపన
- హాజరైన ఆచార్య కోదండరాం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ఉద్యమ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కార్యక్రమం





తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 17: తొలి తెలంగాణ పోరాటంలో అమరవీరుల త్యాగాలు.. మళ్లీ తెలంగాణ ఉద్యమ దశలో పోరాటయోధుల ప్రాణార్పణం.. తెలంగాణ సాధనకు ప్రధాన కారణాలుగా నిలిచాయి. అలాంటి తెలంగాణ అమరవీరులకు గుర్తుగా ఒక స్థూపాన్ని ఏర్పాటు చేయాలన్న ఉద్యమకారుల కోరిక మొత్తానికి ఫలించింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు స్వాతంత్ర సమరయోధుల విగ్రహాల పక్కన అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేసే కార్యక్రమం బుధవారం జరిగింది. ఆచార్య కోదండరాం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గణతంత్ర దినోత్సవం నాటికి ఈ స్థూపం ఏర్పాటు పూర్తి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజాసంఘాల నాయకులు, ఉద్యమ సంఘాల జేఏసీ నాయకులు జేఏసీ చైర్మన్ ఏం జనార్ధన్,టి జి శ్రీనివాస్,వైస్ చైర్మన్ టీ కరుణాకర్, తాలూకా కన్వీనర్ నక్క బాల్ రాజ్ యాదవ్ నిర్వహణ కమిటీ సభ్యులు గొర్ల రాము,శ్రీహరి, రామారావు, రఘు,రవి,అర్జున్ కుమార్, కృష్ణయ్య,నర్సింలు,హెల్త్ శ్రీనివాస్,చిన్నంతుల అనంతం, బాదేపల్లి సిద్ధార్థ, జియోనన్ సుధాకర్ రెడ్డి, లక్ష్మయ్య, రవీంద్రనాథ్, ఎంఈఓ మనోహర్,మందారం నరసింహులు గౌడ్, డెంటిస్ట్ నరేందర్ కృష్ణ, శ్రీశైలం, రామచంద్రయ్య ,గంట్లవెల్లి సుమన్ తదితరులు తెలిపారు., కాంగ్రెస్ నాయకులు, బిసిసేన నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వై రవీందర్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అందే మహేశ్వర్, బుర్ర శంకర్ గౌడ్**



తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 17: యువ నాయకులు మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉద్యమకారులు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కుమారుడు, కేశంపేట మండలం మాజీ ఎంపీపీ ఎల్గనమోని రవీందర్ యాదవ్ జన్మదిన సందర్భంగా మాజీ గ్రంథాలయ వైస్ చైర్మన్ మహేశ్వర్ అందె, గ్రంథాలయ మాజీ డైరెక్టర్ బుర్ర శంకర్ గౌడ్ మరియు నియోజకవర్గ నాయకులు బీఆర్ఎస్ నాయకులు వచ్చి రవీందర్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పిలిస్తే పలికే రవన్నగా పేరుగాంచి, నాయకులందరినీ కలుపుకుంటూ పోతూ, నిస్వార్థ భావనతో పార్టీకి సేవలు అందించి, నిరంతరం పార్టీ పటిష్టతకై, నిర్విరామం కృషి చేస్తున్న సీనియర్ నాయకులు వై రవీందర్ యాదవ్ మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని, జన్మదిన సందర్భంగా భగవంతుని ఆశీస్సులు ఆయనకు నిండుగా ఉండాలని, ప్రజాసేవలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

# ఘనంగా మోత్కూల గూడ గ్రామపంచాయతీలో ప్రజాపాలన దినోత్సవం

**పాల్గొన్న గ్రామ కార్యదర్శి, గ్రామ పెద్దలు,నాయకులు**

తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 17: ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని నందిగామ మండల కేంద్రంలోని మోత్కూల గూడ గ్రామపంచాయతి వద్ద బుధవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రామ పంచాయితీ కార్యాలయాల ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు. ?ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, గ్రామ పెద్దలు, యువకులు, నాయకులు, ప్రతి ఒక్కరు పార్టీల అతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

### నరేంద్ర మోదీ గారి 75 వ పుట్టిన రోజు సందర్భంగా రక్త దాన శిబిరం

### బీజేపీ పార్టీ నిర్వహించిన రక్తదాన శిబిరం లో బీజేపీ నేతలు రక్తదానం

### మోదీ కోసం రక్తమే కాదు ప్రాణాలు ఇవ్వడానికైన సిద్ధమే"ఎంకనోళ్ల వెంకటేష్" బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 17:** భారతప్రదాని పూజ్యులు శ్రీ నరేంద్రమోది 75 వ పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజు షాద్ నగర్ పట్టణంలోనీ ఏబీ కాంప్లెక్స్ లో షాద్ నగర్ టౌన్ మరియు ఫరూక్ నగర్ మండలం సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరం లో బీజేపీ నేతలు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం చాలా సంతోషకరమని అందులో ఉడతా భక్తిగా తను కూడా రక్త దానం చేయడం తన పూర్వజన్మ సుకృతం అని బీజేపీ నాయకులు ఎంకనోళ్ల వెంకటేష్ పేర్కొన్నారు.ఎంకనోళ్ల వెంకటేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోజు భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ 75 వ పుట్టినరోజు సందర్భంగా వారి సేవ భావానికి వారి దాతృతానికి వారికి ఈ దేశం పై ఉన్న ప్రేమ అకుంఠత దీక్షకు ప్రతిఫలంగా రక్తదానం చేయడం చాలా చిన్న విషయం అని ఎన్నో సందర్భాలలో రక్త దానం చేయడం జరిగిందని కానీ ఈ రోజు నరేంద్ర మోదీ పుట్టిన సందర్భంగా రక్తదానం చేయడం చాలా ప్రత్యేకమైంది అని ఆయనకోసం రక్తమే కాదు ప్రాణాలు ఇచ్చిన తక్కువే అని ఆయనకు సేవ చేసుకొనే భాగ్యం ఈ విదంగా వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.నరేంద్ర మోదీ మరో శివాజీ, మరో సుభాష్ చంద్రబోస్, ఆయన ఈ దేశంలో పుట్టడం భారతావని చేసుకున్న అదృష్టం ఇలాంటి మనిషి మల్ల పుట్టాడు అని ఆయన ఉండగా ఈ దేశాని కి ఎలాంటి ముప్పు వుండదని,ప్రత్యర్థుల గుండెల్లో వణుకుపుట్టించే కర్మయోగి. ఈ దేశాన్ని అగ్రగామిగా నిలబెట్టిన యోధుడు శ్రీ నరేంద్ర మోదీ అని పేర్కొన్నారు.ఆ మహనీయుని కోసం ఎంతచెప్పినా తక్కువే ఆడంబరాలకు పోకుండా తన కన్న తల్లి అంత్యక్రియలు అనుకున్న సమయంలో పూర్తిచేసి వెంటనే అధికారిక కార్యక్రమంలో పాల్గొన్న మకుటం లేని మనిషి శ్రీ నరేంద్ర మోదీ, ప్రధానిగా ఒక్క రోజు సెలవు తీసుకోకుండా నిరంతరం ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తున్న మహోన్నత మైన వ్యక్తి శ్రీ నరేంద్ర మోదీ, దేశ హితమే తన ధ్యేయంగా దేశ ప్రజలే తన కుటుంబంగా ముందుకు వెళ్తున్న ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో ఈ దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలనీ వారికి మరొక్క సారి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, షేరీ విష్ణువర్ధన్ రెడ్డి, పిట్టల సురేష్, హరి భూషణ్ తదితరులు పాల్గొన్నారు.





## తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం

**తొలి అక్షరం/దంతాలపల్లి సెప్టెంబర్ 17:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం రోజు ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ సునీల్ కుమార్ రెడ్డి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, జీ పీ ఓ లు శ్రవణ్, సతీష్, నవీన్, సతీష్, శిరీష,ఉదయ్, ప్రసన్న వాణి,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

### ●రామన్నపేట బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి







**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 17:**రామన్నపేట మండల కేంద్రంలో సుభాష్ సెంటర్ వద్ద బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం అలాగే భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బస్టాండ్ ఆవరణంలో మొక్కలు నాటి సుభాష్ సెంటర్లో కేక్ కట్ చేసి రామన్నపేట హాస్పిటల్ లో పండ్ల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 రోజున భారతదేశంలో స్వతంత్రం వచ్చినా కానీ మన తెలంగాణలో నిజాం పరిపాలన కొనసాగిస్తూ అరాచకాలను సృష్టిస్తూ అమాయకులైన హిందువులని చంపుతూ ఆడవారి మన ప్రాణాలు తీస్తూ ఆటవిక పాలన కొనసాగిస్తున్నటువంటి నైజాంని ఆనాడు ఉన్నటువంటి ఉప ప్రధానమంత్రి దేశ హోమ్ మినిస్టర్ గా ఉన్నటువంటి సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ మిలిటరీని హైదరాబాద్ నలుమూలల నిలబెట్టి రచకారుల మెడలు వంచి నైజాం నవాబ్ కాళ్ల బేరానికి వచ్చేటట్టు చేసి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో నైజాం నవాబ్ వచ్చి విలీనం చేస్తాం మమ్ములను వదిలేయండి అని వేడుకునేటట్టు చేయడం జరిగింది. ఆనాటి నుంచి ఈనాటి వరకు కాంగ్రెస్ గవర్నమెంట్ గానీయండి టిఆర్ఎస్ గవర్నమెంట్ గాని అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహిస్తామని చెప్పేసి కల్లబొల్లి మాటలు చెబుతూ కాలం గడుపుతున్నాయి తప్పితే అధికారికంగా చేసిన దాఖలాలు లేవు భారతీయ జనతా పార్టీ నుంచి మేము డిమాండ్ చేస్తున్నాం సెప్టెంబర్ 17 తెలంగాణ దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం చెయ్యని యెడల వచ్చే గవర్నమెంట్ బిజెపి గవర్నమెంట్ ది బిజెపి గవర్నమెంట్ వచ్చిన తర్వాత దీన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పేసి తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య మాధురి ప్రభాకర్ రావు జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లపు దుర్గయ్య మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ బెజ్జంకి శివకృష్ణ బీజేవైఎం జిల్లా నాయకులు అక్కినపల్లి సైదులు మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్ మండల కార్యదర్శి గన్నెబోయిన మధు రేపాక లింగస్వామి బాత్క నరేష్ బందెల సంజీవ బిజెపి సీనియర్ నాయకులు శనకొండ భిక్షమాచారి సుభాష్ మన్యం పద్మా రెడ్డి కట్ట యాదయ్య సురేష్ ధర్మరాజు రమేష్ గట్క శీను జిల్లా లక్ష్మీనారాయణ రాపోలు స్వామి మోరే రాజయ్య గోపగోని అశోక్ ఏనూతుల సురేష్ సింగు శంకర్ రెడ్డి ఐలాపురం అశోక్ సైదులు గురజాల మహేందర్ రెడ్డి గురజాల నవీన్ రెడ్డి వీరమల్ల వీరేష్ సురివి శేఖర్ వీరమల్ల నరసింహ డాకోజి నాగరాజు కోనూరు నవీన్ మేడపైన కృష్ణ అక్కినపల్లి రాము సాయి యెన్నం రాజు కంచి రమేష్ ఆ కిటి వేణు గొర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## కేశంపేటలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

### - హాజరైన మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 17:** ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కేశంపేట మండల కేంద్రంలో బుధవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ లో ఎంపీడీఓ రవిచంద్ర కుమార్ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయాల ఆవరణలో తహసీల్దార్ ఆజాం అలీ ఖాన్ లు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాలకు మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, మాజీ సర్పంచులు యెన్నం శ్రీధర్ రెడ్డి, తలసాని వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారంతా ప్రజాపాలన దినోత్సవం ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ, ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# షాద్ నగర్ సర్కార్ దవఖానలో అభిమాన నేత రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలు

### రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన మాజీ కౌన్సిలర్ బచ్చలి నరసింహా



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 17:** తన అభిమాన నాయకుడి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నేతలు, అభిమానులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే బుధవారం పట్టణంలోని సర్కార్ దవఖాన ఆవరణలో మాజీ కౌన్సిలర్ బచ్చలి నరసింహా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ ను మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్ కట్ చేసి రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ప్రజాసేవే తమ లక్ష్యమని రీతిలో, నైతిక విలువలను పాటిస్తూ రాజకీయాలలో వై. రవీందర్ యాదవ్ రానున్న రోజుల్లో గొప్ప పదవులు అనుభవించాలని ఈ సందర్భంగా పార్టీ నేతలు ఆకాంక్షించారు. ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరించడంతోపాటు, పార్టీ నేతలకు అండగా నిలుస్తున్న వై. రవీందర్ యాదవ్ కు మరో మరో మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, నాయకులు వీరేశం గుప్తా, లక్ష్మణ్ నాయక్, రవి యాదవ్, జూపల్లి శంకర్, పిల్లి శేఖర్, సుజీవన్, బిశ్వ రామకృష్ణ, చిన్న యాదగిరి, నందిగామ శ్రీనివాస్, రాములు, మహేష్, బాలరాజ్, శివ శంకర్, రమేష్, నరేష్, కృష్ణయ్య, రాజు తదితరులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



# ఘనంగా విశ్వకర్మ జయంతి

### ●శివ మారుతి గీత అయ్యప్ప మందిరం నుండి బ్రహ్మంగారి మఠం వరకు భారీ ఊరేగింపు ●ఊరేగింపులో పాల్గొన్న పలువురు పట్టణ విశ్వకర్మలు



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 17:** భగవాన్ విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వ కర్మలు పంచదాయి వృత్తుల అందరు భగవాన్ విశ్వ కర్మను షాద్ నగర్ శివ మారుతీ దేవాలయం నుండి షాద్ నగర్ ముఖ్య కూడలి ద్వారా బ్రహ్మం గారి దేవాలయం వరకు ఊరేగింపు గా వెళ్ళటం జరిగింది. ఈ ఊరేగింపు లో చిన్న పిల్లలు ఆట పాట లతో కోలాటాలు చేస్తూ మరియు పట్టణ పెద్దలు మాజీ మున్సిపాలిటీ చైర్మన్ కొందూటి నరేందర్ అదేవిదంగా వివిధ పార్టీ ల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో నాగులపల్లి శీను రాజు కాసోజు శివ మధు వంశీ కృష్ణ శ్రీనివాస్ చారి డిస్కో శీను శరత్ కృష్ణరవి చారి ప్రవీణ్ నాగరాజు శివ చందు సుధాకర్ చారి విజయ్ కృష్ణచారి రాజు అశోక్ చారి సురేష్ చారి విశ్వకర్మ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ నియోజకవర్గం బీసీ సేన నాయకులు చురుగ్గా పనిచేస్తున్నారు

### ●నియోజకవర్గం బీసీ సేన నాయకులు



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 17:** పార్టీలకు అతీతంగా అన్ని కార్యక్రమంలో చురుగ్గా పనిచేస్తున్న షాద్ నగర్ నియోజకవర్గం బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప, బిసి సేన నాయకులు ప్రతి ఒక్కరికి సపోర్టుగా ఉంటా అటున బిసి సేన నాయకులు తెలియజేశారు. షాద్ నగర్ టౌన్ బీసీ సేన అధ్యక్షులు తంగేడుపల్లి శంకర్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్,అసెంబ్లీ కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్,టౌన్ అధ్యక్షులు భాగ్యలక్ష్మి గౌడ్,ఫరూక్ నగర్ మండల ఉపాధ్యక్షులు స్రవంతి రాజు,15వ వార్డు అధ్యక్షులు అనురాధ, ఉపాధ్యక్షులు సింధూరం,కార్యదర్శి పుష్పమ్మ,సహాయ కార్యదర్శి పరమేశ్వరి బిసి చిన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనింగ్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఐసిడిఎస్ డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహారావు



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్17:** రామన్నపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పోషన్ బి పడాయి బి . ట్రైనింగ్ ప్రోగ్రామ్ మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమంలో భాగంగా మూడవరోజు జిల్లా అధికారి డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహారావు హాజరవడం జరిగింది అంగన్వాడీ టీచర్స్ ని ఉద్దేశిస్తూ పోషణ బి పడాయిబి కార్యక్రమం క్రమంలో లో నవచేతన 0 నుండి 3 ఇయర్స్ పిల్లలకి, ఆదర్శశీల 3 నుండి 6 ఇయర్స్ పిల్లలకి సంరక్షణ గురించి,పోషణ డిజేబుల్డ్ చిల్డ్రన్ గురించి సామ్ మామ్ పిల్లల పైన ప్రత్యేక సంరక్షణ గురించి తెలియజేయడం జరిగింది, అలాగే అంగన్వాడీ టీచర్స్ కి ఆయాలకు రెండు జతల యూనిఫార్మ్స్ ఇవ్వడం జరిగింది ప్రాజెక్ట్ అధికారిని వి వెంకటరమణ మేడం ఏసి డిపిఓ సమీరా మీర్జా మేడం ప్రాజెక్టులోని సూపర్వైజర్స్ హాజరవడం జరిగింది



## ఫోటో గ్రాఫర్ కుటుంబానికి చేయూత



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 17 :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ నకిరేకంటి మహేష్ కుటుంబానికి రామన్నపేట మరియు చౌటుప్పల్ మండలాల ఫోటోగ్రాఫర్లు ఆర్థిక సహాయంగా వసూలు చేసిన 39700 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రోజు ఎన్నమాచారి జిల్లా సహాయ కార్యదర్శి భాషమల్ల సంతోష్ కాటంరాజు సీనియర్ ఫోటోగ్రాఫర్ జక్కా చలమందారెడ్డి రామన్నపేట మండలాధ్యక్షులు మెడబోయిన ఉపేందర్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు తూర్పునూరి సాయిలు రామన్నపేట మండల కోశాధికారి కమల్ శెట్టి శ్రీకాంత్ కుటుంబ భరోసా ఇంచార్జ్ పగుడాల శివ గణేష్ మాజీ వైస్ ఎంపీపీ నాగటిఉపేందర్ చౌటుప్పల్ మండలం సహాయ కార్యదర్శి రోషన్న గారి రాఘవేంద్ర, మొగిలి రమేష్, కాట్రేగు సంజీవ,నాగటి రవి గంగాపురం శ్రీనాథ్ తదితరులు పాల్గొనడం జరిగింది..

## తెలంగాణకు కాళేశ్వరం కల్పతరువు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### తెలంగాణ భవన్‌లో రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై డాక్యుమెంటరీ

### పాల్గొన్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

### హాజరైన మాజీమంత్రులు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,బీఆర్ఎస్ నాయకులు





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 17:** తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై రూపొందించిన డాక్యుమెంటరీ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు.కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణకు కాళేశ్వరం ప్రాజెక్ట్ కరువు వచ్చిన కాపాడే కల్పతరువు,కామధేను అని,వరి సాగులో దేశంలో తెలంగాణను ప్రథమ స్థానంలో నిలిపిన ప్రాజెక్టు కాళేశ్వరం అని, కేసీఆర్ అంటే కాలువలు,చెరువులు రిజర్వాయర్లు అని భవిష్యత్తులో తెలంగాణ లో ప్రతిఒక్కరు గుర్తుపెట్టుకుంటారని.కాళేశ్వరం ప్రాజెక్టు యొక్క గొప్పతనం కాంగ్రెస్ వాళ్లకు తెలియదని,భవిష్యత్తులో సాధారణ వర్షపాతం లేన్నప్పుడు,వరదలు రానప్పుడు కరువు వస్తే కరువులో కూడా నీళ్లు లభ్యమయ్యే ఒకే ఒక ప్రాంతమే మేడిగడ్డని ఇదే తెలంగాణకు కల్పతరువు అని కేటీఆర్ అన్నారు .ఈకార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ ఇసుక ట్రాక్టర్ సీజ్

**తొలి అక్షరం/మిర్యాలగూడ,సెప్టెంబర్ 17:** నల్గొండ జిల్లా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ బుధవారం



ఇసుక రీచ్ లను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న ఒక ట్రాక్టర్ను సీజ్ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామం నుండి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ యాద్గారిపల్లి సమీపంలో పట్టుకున్నారు. రూరల్ పోలీసులకు అప్పగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్రమ కార్యక్రమాల్లో పాల్గొనకూడదని భవిష్యత్తులో నియమాలను ఉల్లగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సహజ వనరులను సంరక్షించడంలో ప్రజలు సహకరించాలని కోరారు. వారి వెంట డీఎస్పీ రాజశేఖర్ రాజతోపాటు మిర్యాలగూడ తాసిల్దార్ సురేష్, రూరల్ ఎస్సై లక్ష్మయ్య తదితరులు ఉన్నారు

# గొర్రెలు మేకల గ్రామ సొసైటీల ఎన్నికలు నిర్వహించాలి

### గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్

### కంఠాయపాలెం గ్రామంలో జిఎంపిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 17:** గొర్రెలు మేకల గ్రామ సహకార సొసైటీల ఎన్నికలు నిర్వహించాలని గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం (జిఎంపిఎస్) జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో గ్రామ సొసైటీ అధ్యక్షుడు కొండ వెంకన్న ఆధ్వర్యంలో గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం (జి.ఎం.పి.ఎస్) సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం అశోక్ మాట్లాడుతూ గ్రామాలలో గ్రామ సహకార సొసైటీల ఎన్నికలు నిర్వహించక దాదాపు 10 సంవత్సరాలు కావస్తున్న ఎన్నికలు జరపకుండా గత ప్రభుత్వం సహకార



సొసైటీలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు సొసైటీల ఎన్నికలు నిర్వహించి గ్రామాలలో సహకార సొసైటీలు నిర్వీర్యం కాకుండా పరిరక్షించాలని అన్నారు. గొర్రెలు మేకల సహకార సొసైటీ ఎన్నికలు నిర్వహించకపోయేసరికి వెటర్నరీ హాస్పటల్లలో వైద్యులతో మాట్లాడే వారు లేక గొర్ల కాపర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో వెటర్నరీ హాస్పిటల్లలో గొర్లు మేకలకు అన్ని రకాల మందులు అందజేసేవారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక ఏ ఒక్క వ్యాక్సిన్ మందులు అందుబాటులో ఉండడం లేదన్నారు. గొర్ల కాపర్లు మేకలకు వ్యాక్సిన్లు మందులు కొనలేక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి వెటర్నరీ హాస్పిటల్ ద్వారా గొర్రెలు మేకలకు నటల మందుతో పాటు అన్ని రకాల మందులు సరఫరా చేయాలని... తక్షణమే గొర్ల మేకల గ్రామ సహకార సొసైటీల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, సంగం జిల్లా కమిటీ సభ్యులు కొండ రాము, సంఘం నాయకులు ఎర్రం రాజు, కొండ ఐలయ్య, బోర స్వామి, కొండ వెంకట మల్లు, బోర లింగన్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు

### • బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నాయిని అనూష -అశోక్.

**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నెక్కొండ మండల బిజెపి ఆధ్వర్యంలో భారీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నాయిని అనూష- అశోక్ మాట్లాడుతూ, ప్రధాని మోడీ నాయకత్వం దేశానికి ఒక నూతన దిశానిర్దేశం చేసిందని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ అభివృద్ధికి మోడీ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలా అండగా నిలిచిందని చెప్పారు. తెలంగాణలో రహదారుల నిర్మాణం, విద్యుత్ సరఫరా, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం వంటి విషయాల్లో కేంద్రం పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందని ఆయన వివరించారు. ముఖ్యంగా హైదరాబాద్ చుట్టూ ఉన్న జాతీయ రహదారుల విస్తరణ, కొత్త రహదారుల నిర్మాణాలతో తెలంగాణలో మౌలిక సదుపాయాలు



మెరుగుపడ్డాయని ఆయన అన్నారు.అలాగే, కేంద్ర ప్రభుత్వ 'జల్ జీవన్ మిషన్' ద్వారా తెలంగాణలోని ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించేందుకు సహకారం అందిందని చెప్పారు. 'ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి' పథకం ద్వారా తెలంగాణ రైతులు కూడా లబ్ధి పొందుతున్నారని, ఇది రైతు సంక్షేమం పట్ల మోదీ నిబద్ధతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం 'డిజిటల్ ఇండియా' ద్వారా తెలంగాణలో ఇ-గవర్నెన్స్ సేవలను మరింత వేగవంతం చేసిందని, ఇది పాలనలో పారదర్శకతను పెంచిందని ఆయన తెలిపారు. దేశాభివృద్ధికి,



తెలంగాణ పురోగతికి మోదీ ప్రభుత్వం చేస్తున్న కృషిని తాము ప్రశంసిస్తున్నామని నాయిని అనూష -అశోక్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైనవారికి నివాళులర్పించి, రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జండా ఆవిష్కరణ మోడీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు మండల ఉపాధ్యక్షులు దామచర్ల రామారావు, శ్రీరంగం సంపత్, ప్రధాన కార్యదర్శి రాంపల్లి రాజగోపాల్, కార్యదర్శి కోయ్యాడ అనిల్ కుమార్ గౌడ్ చిన్న కొర్పోల్ , సీనియర్ నాయకులు తాళ్లూరి లక్ష్మయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు సురేష్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు జమ్ముల సుధాకర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు నీలం ఏలందర్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు లావుడియా శ్రీనివాస్, లావుడియాలపతి జై ప్రకాష్, రాకేష్ యువ నాయకులు కుడికాల సుదీర్‌లు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర చెరిపివేస్తే చెరిగిపోయేది కాదు

### పేదలకు భూ పంపిణీ చేసి ఆత్మగౌరవాన్ని పెంచింది కమ్యూనిస్టులే.

### 4000 మంది కమ్యూనిస్టు యోధుల బలిదానమే వీర తెలంగాణ పోరాటం...

### ఎండి. జహంగీర్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

**తొలి అక్షరం: యాదాద్రి వలిగొండ, సెప్టెంబర్, 17:** వలిగొండ మండల కేంద్రంలోని "వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం ప్రపంచంలో ఎన్నో పోరాటాలకు స్ఫూర్తినిచ్చిందన్నారు నాడు తెలంగాణ ప్రాంతంలో దొరలు, జాగిర్దారులు, పటేల్ పట్వారిలు, నైజాం రజాకారు యూనియన్ సైన్యాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి జరిపిన మహోన్నత పోరాటమన్నారు ఈ పోరాటం దోపిడీ, పీడనలను,వెట్టి చాకిరిని నిర్మూలించడమే కాకుండా ప్రజలకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందన్నారు సుమారు 4000 మంది రక్త తర్పణతో లక్షలాధి ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిపెట్టిందన్నారు నాడు విసునూరు రామచంద్రారెడ్డి, జన్నారెడ్డి ప్రతాప్ రెడ్డి లాంటి దుర్మార్గులను తరిమికొట్టిన చరిత్ర సాయుధ రైతాంగ పోరాటమన్నారు ఆ పోరాటానికి నాయకత్వం



వహించింది కమ్యూనిస్టులు మాత్రమేనని పోరాట చరిత్రను గుర్తు చేశారు కమ్యూనిస్టుల నాయకత్వాన 3000 గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు సాధించిపెట్టిందనారు ఈ పోరాటం ప్రజాస్వామ్యాన్ని కాపాడిందన్నారు,భూ పంపిణీ ద్వారా లక్షలాది మంది పేదలకు భూమిని సాధించి పెట్టిందన్నారు, మహిళలకు సమాన అవకాశాలు ఇచ్చి మహిళల్ని కథనరంగంలో కార్యోన్ముఖులను చేసి వారిని నాయకత్వ స్థానంలోకి తీసుకువచ్చిందన్నారు మల్లు స్వరాజ్యం,ఆరుట్ల కమలాదేవి లాంటి వీరనారులను తయారు చేసిందన్నారు పేదలకు, ముఖ్యంగా మహిళలకు విద్యను అందించే విషయంలో ఆంధ్ర మహాసభ నాయకత్వంలో వయోజన విద్యాను ప్రారంభించి లక్షలాది గ్రామాల్లో చదువు చెప్పిందన్నారు ఈ పోరాటం ద్వారా అనేకమంది కవులు కళాకారులు ముందుకు వచ్చారని బండి యాదగిరి,సుద్దాల హనుమంతు,సి నారాయణరెడ్డి,కాలోజి నారాయణరావు లాంటివారు అనేకమంది సాయుధ రైతాంగ పోరాటంలో ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు ఘనమైన చరిత్ర కలిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లింలు గొడవగా వక్రీకరణ చేయాలని భావిస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ లకు ఈ పోరాటంతో ఎలాంటి సంబంధం లేదన్నారు వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతం రంగు పులిమితే చరిత్ర హీనులవుతారని అన్నారు 4000 మంది కమ్యూనిస్టు యోధుల బలిదానమే వీరోచిత సాయిధర రైతాంగ పోరాటమని గుర్తు చేశారు నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా దేశ ప్రజలు పోరాడుతున్న సమయంలో బ్రిటిష్ వారివంతన చేరిన గాడ్సే సావర్కర్ల వారసులు బిజెపి ఆర్ఎస్ఎస్ సంగుపరివారశక్తులు అన్నారు ప్రపంచ చరిత్రలో వీరోచిత స్థానం కలిగిన వీర తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను ఎవరో చెరిపేస్తే చెరిగిపోయేది కాదని ఆ చరిత్రను ముందుకు తీసుకెల్లే అనేకమంది నాటి పోరాట వారసులు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ఉన్నారన్నారు ప్రజలు ఉన్నంతవరకు ఈ చరిత్ర ఉంటుందని ఈ పోరాట చరిత్రను గ్రామ గ్రామాన నేటి తరానికి అందించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై వారి వారసులపై ఉందన్నారు మత చిచ్చు రేపి తమ పబ్బము గడుపుకోవాలని చూస్తున్న మతోన్మాదముకలకు వ్యతిరేకంగా పోరాడినప్పుడే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరుల వారమవుతామని, మతోన్మాదంపై పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, గడ్డం వెంకటేశం,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్,పట్టణ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, పిఎన్ఎమ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటేపాక శివకుమార్,ఈర్లపల్లి ముత్యాలు,పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య వేముల లక్ష్మయ్య, శీలం ఇందిర,నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి,రోండి మల్లేష్,రుద్రపల్లి రామలింగం,బిక్షపతి,శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం కార్యక్రమాలు: మిర్యాలగూడ ప్రాజెక్టు సిడిపిఓ రేఖల మమత

**తొలి అక్షరం/మిర్యాలగూడ/ సెప్టెంబర్ 17:** మిర్యాలగూడ అర్బన్ప్రాజెక్టు సిడిపిఓ రేఖల మమత ఆధ్వర్యంలో 3 రోజుల "పోషన్ భీ - పడాయి భీ" కార్యక్రమంలో భాగంగా. "పోషన్ భీ - పడాయి భీ" కార్యక్రమం అర్బన్ టీచర్స్ అందరికీ ఒక బ్యాచ్ గాను, రూరల్ టీచర్స్ అందరికీ ఒక బ్యాచ్ గానూ, మిర్యాలగూడ ఎంపీడీఓ ఆఫీస్ మీటింగ్ హాల్స్ లలో 2 వ రోజు ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా సీడీపీఓ సూపర్వైజర్ షెడ్యూల్ ప్రకారం పోషకాహార ప్రాముఖ్యత గురించి, ఆహార వైవిధ్యం మరియు సమతుల ఆహారం గురించి వివరించడం జరిగింది, అదేవిధంగా గర్భిణీ స్త్రీల యొక్క 1000 రోజుల ప్రాముఖ్యత గురించి, మరియు అతి తీవ్ర లోప పోషణ,తీవ్ర లోప పోషణ, కలిగిన పిల్లల గురించి తగిన జాగ్రత్తలను గురించి వివరించడం జరిగింది.అదేవిధంగా పర్యవేక్షణతో కూడిన అనుబంధ పౌష్టికాహారం, గురించి ,అందులోని 10 స్టెప్స్ గురించి కూడా అంగన్వాడీ టీచర్స్ కి అవగాహన కల్పించి ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.



# సామాజిక న్యాయం, ప్రజల ఆకాంక్షలే ప్రభుత్వ లక్ష్యాలు



**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం**


**క్యాంపు కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన తెలంగాణ ఉద్యమకర్త ప్రొఫెసర్ కోదండరాం**

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాలు జాతీయ జెండా ఆవిష్కరణ**

**ప్రపంచ ఉద్యమాల చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం గొప్పది**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 17:** ప్రపంచ ఉద్యమాల చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం గొప్పదని ఉద్యమకారుల స్ఫూర్తితో తెలంగాణలో సామాజిక న్యాయం, ప్రజల ఆకాంక్షలే ప్రభుత్వ లక్ష్యాలుగా ముందుకు సాగుతామని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా షాద్ నగర్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాలు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ప్రొఫెసర్ కోదండరాం ఇరువురు కలిసి క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యాలయానికి విచ్చేసిన కోదండరాము ఉద్యమకారులు అదేవిధంగా జేఏసీ సభ్యులు పెద్ద ఎత్తున సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన దినోత్సవం ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. సాయుధ పోరాట స్ఫూర్తితోనే ప్రజా పాలన తెచ్చుకున్నామన్నారు. సెప్టెంబర్ 17వ తేదీ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా.. ఘనంగా తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించామని, ఈ రోజు తెలంగాణ చరిత్రకు శ్రీకారం చుట్టిన రోజు అని గుర్తు చేశారు. బానిస సంకెళ్లు తెంచడానికి అమరులైన వారికి ఈ సందర్భంగా ఆయన ఘనంగా నివాళులర్పించారు. సామాజిక న్యాయం, ప్రజల ఆకాంక్షలే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. స్వేచ్ఛ, సమానత్వంలో తెలంగాణ రోల్‌మోడల్ అని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి అవకాశాలు అందుకోవాలంటే విద్యే మార్గమని చెప్పారు. గొప్ప లక్ష్యాలతో యంగ్ ఇండియా స్కూల్స్‌కి శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే వివరించారు. భవిష్యత్ తెలంగాణ కోసం విద్యపై ప్రభుత్వం భారీ పెట్టుబడి పెట్టిందన్నారు. విద్యతో పాటు క్రీడలకు సైతం తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. మహిళలకు పెద్దపీట వేస్తూ కోటి మందిని కోటీశ్వరులుగా ప్రభుత్వం చేస్తుందని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర మరువలేనిదని చెప్పారు. మహిళల అభివృద్ధికి అండదండలు అందిస్తున్నామన్నారు. త్వరలో విద్యా పాలసీ తీసుకొస్తామని ముఖ్యమంత్రి యువత రెడ్డి స్పష్టం చేస్తున్నారని గుర్తు చేశారు. రుణమాఫీ ద్వారా రైతులకు విముక్తి కల్పించామని గుర్తు చేశారు. రైతులను రాజులు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వివరించారు. రైతుల సంక్షేమం విషయంలో ఎలాంటి రాజీ లేదని స్పష్టం చేశారు. రైతుల పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, జేఏసీ నాయకులు, బిసి సేన నాయకులు తెలిపారు.



## పోషకాహారంతో పాటు విద్యను మెరుగుపరచడమే లక్ష్యం

**● మరిపెడ సెక్టార్ సిడిపిఓ ఎల్లమ్మ**

**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్17:** పోషకాహారంతో పాటు మెరుగైన విద్యను విద్యార్థులకు అందించడమే అంగన్వాడీల లక్ష్యమని మరిపెడ సెక్టార్ సిడిపిఓ ఎల్లమ్మ అన్నారు. బుధవారం నర్సింహులపేట మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "పోషన్ బి" పడాయి బి" అనే శిక్షణ కార్యక్రమాలు రెండో రోజు కొనసాగుతున్నాయి. ఆమె మాట్లాడుతూ..ఈ శిక్షణలో అంగన్వాడీలకు వినూత్నంగా బోధనా పద్ధతులు,పిల్లలకు అవసరమైన నైపుణ్యాలు,అభ్యాస వాతావరణాన్ని మెరుగుపరచడం వంటి సామర్థ్యాలపై శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.ఈనెల 16 నుంచి18వ తేదీ వరకు మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు కొనసాగుతాయని అన్నారు.బాలికల విద్య,ఆరోగ్యం ప్రాముఖ్యత అంగన్వాడి కేంద్రాలు చేయాల్సిన కార్యక్రమాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.శిక్షణ అనంతరం వీరు నేర్చుకున్నది కేంద్రాల్లో అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు షకీరా బేగం,కవిత,సుధ అంగన్వాడీలు తదితరులు ఉన్నారు.

## కేశంపేటలో నూతన గ్రామ పరిపాలన అధికారుల నియామకం

**నూతన గ్రామ పరిపాలన అధికారుల నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన కేశంపేట మండల మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**



**తొలి అక్షరం/కేశంపేట, సెప్టెంబర్ 17:** కేశంపేట మండలంలోని వివిధ గ్రామాలకు నూతనంగా నియమితులైన గ్రామ పాలనాధికారుల ను ఈరోజు కేశంపేట్ మండల మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అభినందించి నూతన గ్రామ పరిపాలన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, కేశంపేట్ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాండ్ర విశాలా శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పాలన అధికారుల నియామకాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఉద్దేశించబడ్డాయని, భూ రికార్డులను ఖచ్చితంగా మరియు సకాలంలో నిర్వహించడం వీరి ప్రధాన బాధ్యతగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సరిగ్గా చేరేలా చూడటం మరియు అమలులో సహాయం చేయడం, రెవెన్యూ గ్రామంలోని భూ సమస్యలను పరిష్కరించడం, భూ కబ్జాలను అడ్డుకోవడం. రెవెన్యూకు సంబంధించిన పన్నులు, సెస్‌లు, ఇతర మొత్తాలను వసూలు చేయడం, గ్రామ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయడం. రెవెన్యూ శాఖకు పేరున్న అవినీతి మచ్చను తొలగించి, పారదర్శకతను తీసుకురావడం, గ్రామీణ పరిపాలనలో వీరు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తారని, అట్టడుగు స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండే అధికారులు వీరిలో ముఖ్యులు, క్షేత్రస్థాయిలో ప్రభుత్వం చేసే పనులను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర వహిస్తారని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పరిపాలన అధికారులు ఖచ్చితమైన తత్వంతో పనిచేసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలు అన్ని లబ్ధిదారులకు అందేటట్లు, మచ్చ లేకుండా పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమం







**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 17:** రామన్నపేట మండల వ్యాప్తంగా ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేసిన వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమాల్లో రామన్నపేట ఎంపీడీవో ఏ రాములు తాసిల్దార్ లాల్ బహదూర్ సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డిరామన్నపేట సిఐ ఎన్ వెంకటేశ్వర్లు ఎస్సై డి నాగరాజు ఎక్సైజ్ సీఐ బాలాజీ నాయక్ అగ్రికల్చర్ ఆఫీసర్ బజాజ్ అలీ ఖాన్ ఏపీవో వెంకన్న ఏపిఎం జానీ రామన్నపేటపశుసంవర్ధక శాఖ ఏడి ఇందిరా ఏ ఎస్ డబ్ల్యూ ఓరెమిడాల బిక్షం గ్రామీణ వైద్య అధికారి డాక్టర్ అశ్విని కుమార్ రామన్నపేట ఎంఈఓ గవ్వ.జ్యోతి వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి అధికారులు వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందిఅనంతరం రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతాన్ని నిజాం వారసుల నుంచి నాటి భారత ప్రభుత్వం ఏ విధంగా తనలో విలీనం చేసుకుందో వివరించినారు 1600 సంవత్సరం నుంచి కేవలం రెవిన్యూ వ్యవస్థ మాత్రమే కొనసాగుతూ ఉండేది అని కాలక్రమేనా రెవిన్యూ శాఖ నుంచి వివిధ రకాల శాఖలు విడిపోవడం జరిగిందని రెవెన్యూ వ్యవస్థ అనేది ఏ దేశానికైనా ఏ రాజ్యానికైనా ఏ రాష్ట్రానికైనా ఏ ప్రాంతానికైనా చాలా ముఖ్యమైనది అని తెలిపినారు అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మన రాష్ట్రవ్యాప్తంగా జిపిఓ లను నియమించడం జరిగిందని రామన్నపేట మండలానికిపదిమంది జీపీవోలకు 9నీ మంది నియమించారనితెలిపినారు వారిని సభాముఖంగా ప్రతి ఒక్క అధికారికి పరిచయం చేసినారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్



**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్17:** నర్సింహులపేట మండలం పిచ్చిరాంతండాకు చెందిన బిఆర్ఎస్ నాయకులు భూక్యా రాము నాయక్ సతీమణి భూక్యా సంగీత మృతి చెందగా వారి కుటుంబాన్ని నర్సింహులపేట గ్రామ మాజీ సర్పంచ్ కాలసాని దామోదర్ రెడ్డి పరామర్శించారు.వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న,మాజీ మండల యూత్ అధ్యక్షుడు బండి రమేష్,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ బొల్లం రమేష్ బాబు,తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొత్త రవీందర్ రెడ్డి,సంకపల్లి నరసింహారెడ్డి,మాజీ వార్డు సభ్యులు శంకర్,మదార్,అంకం రామకృష్ణ,మంద వెంకన్న,రేఖ శ్రీనివాస్,భారీ లింగన్న యాదవ్,సంజీవ లు తదితరులు ఉన్నారు.

## ప్రపంచాన్ని శాసించే స్థాయికి భారత్

**బిజెపి మండల అధ్యక్షుడు సూరబోయిన సతీష్**



**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్17:** మోడీ నాయకత్వంలో ప్రపంచాన్ని శాసించే స్థాయికి భారత్ ఎదిగిందని నర్సింహులపేట భాజపా మండల అధ్యక్షుడు సూరబోయిన సతీష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో నిర్వహించిన రక్తదానం శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆలకుంట్ల కుమారస్వామి,అలకుంట్ల జంపయ్య,మండల ఉపాధ్యక్షుడు మెరుగు యాకయ్య,సీనియర్ నాయకులు నెలకుర్తి సత్యనారాయణ రెడ్డి,దాసరి వీరన్న,భూత్ అధ్యక్షుడు బానోతు రమేష్ తదితరులు ఉన్నారు.

## నేడు విశ్వకర్మ జయంతి

**అంగరంగ వైభవంగా విశ్వకర్మ జయంతి**

**శివ మారుతి గీత అయ్యప్ప మందిరం నుండి బ్రహ్మంగారి మఠం వరకు భారీ ఊరేగింపు**

**ఊరేగింపులో పాల్గొన్న పలువురు పట్టణ విశ్వకర్మలు**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 17:** బుధవారం నా భగవాన్ విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వ కర్మలు...పంచదాయి వృత్తుల అందరు భగవాన్ విశ్వ కర్మ ను శివ మారుతీ దేవాలయం నుండి షాద్ నగర్ ముఖ్య కూడలి ద్వారా బ్రహ్మం దేవాలయం వరకు ఊరేగింపు గా వెళ్ళటం జరిగింది... ఈ ఊరేగింపు లో చిన్న పిల్లలు ఆట పాట లతో కోలాటాలు చేస్తూ మరియు పట్టణ పెద్దలు మాజీ మున్సిపాలిటీ చైర్మన్ కొందూటి నరేందర్ అదేవిదంగా వివిధ పార్టీ ల నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో కళాకారులు రంగస్థల నటులు శ్రీ వడ్ల రమేశ్ విశ్వకర్మ కళాజ్యోతి, న్యాయవాది కాసోజు శివ,వంశీ కృష్ణ,శ్రీనివాస్ చారి,మధు చారి,శరత్ కృష్ణ,రవి చారి,సుధాకర్ చారి, విజయ్ చారి,అశోక్ చారి,సురేష్ చారి,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రజా పాలన వేడుకలు

**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్17:** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ రమేష్ బాబు,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సురేష్,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధిక,రైతు వేదికలో వ్యవసాయ అధికారి వినయ్ కుమార్,మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ రామ్మోహన్ రావు,పిఎసిఎస్ కార్యాలయంలో వైస్ చైర్మన్ సంజీవరెడ్డి,గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు,వివిధ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.మండల ప్రగతిని సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలను ఉద్దేశించి అధికారులు ప్రసంగించారు.రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్ బాబు విద్యార్థినిలకు నోట్ బుక్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### కొత్త పంచాయతీ ఏర్పాటు: జీతం లేక కార్మికుడి కన్నీళ్లు...

**తొలి అక్షరం/సైదాపూర్, సెప్టెంబర్17:** సైదాపూర్ మండలం, రామచంద్రపూర్ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు బండారి రాజు, గత ఆరు నెలలుగా జీతం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. రామచంద్రపూర్ నుండి కురుమ పల్లె కొత్త పంచాయతీగా విడిపోయిన తర్వాత, రాజును కురుమ పల్లెకు కేటాయించారు. అయితే, ఈ విభజన కారణంగా అతడి జీతం నిలిచిపోయింది. "మిగతా కార్మికులందరికీ జీతాలు ఇస్తున్నారు, కానీ నాకెందుకు ఇవ్వడం లేదు?" అని రాజు అధికారులను ప్రశ్నించాడు. జీతం లేకపోవడం వల్ల కుటుంబ పోషణ, తల్లిదండ్రుల పోషణ, ఇంటి ఖర్చుల కోసం అప్పులు చేయాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సమస్యపై వెంటనే స్పందించి, రాజుకు రావలసిన జీతాన్ని ఇప్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వరంగల్‌లో శ్రీ వీరాడ్విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

- అన్నప్రసాద వితరణ 3వేల భక్తులకు భోజనం
- విశ్వకర్మ స్వర్ణకార వసతి భవనంలో మహా యజ్ఞం
- ముఖ్య అతిథి జక్కోజు కోటేశ్వరరావు ప్రసంగం





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ పస్తం), సెప్టెంబర్17:** వరంగల్ మహానగరంలోని విశ్వకర్మ స్వర్ణకార విశ్వకర్మ వసతి భవనంలో బుధవారం శ్రీ వీరాడ్విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని విశ్వకర్మ యజ్ఞమహోత్సవ కమిటీ అధ్యక్షులు మండలోజు జగన్, ప్రధాన కార్యదర్శి పోత్కనూరి వేణుగోపాలచారి, కోశాధికారి అడ్లూరి ప్రవీణ్ కుమార్ పర్యవేక్షించారు. సుమారు 3 వేల మంది భక్తులు యజ్ఞంలో పాల్గొని, భక్తి శ్రద్ధలు చాటుకున్నారు. యజ్ఞం ముగిసిన తర్వాత 3వేల మంది భక్తులందరి కోసం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ప్రసాదం స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జక్కోజు కోటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...శ్రీ వీరాడ్విశ్వకర్మ యజ్ఞం నిర్వహించడం వల్ల సమాజంలో శాంతి, శ్రేయస్సు వెల్లివిరుస్తాయని తెలిపారు. కరువు, దారిద్ర్యం తొలగిపోయి, సకాలంలో వర్షాలు కురుస్తాయని, ప్రజలకు అష్టైశ్వర్యాలు కలుగుతాయని ఆయన వివరించారు. ప్రకృతి, నవగ్రహాలు, పంచభూతాలు, సకల దేవతల అనుగ్రహం పొందడానికి ఇటువంటి మహా యజ్ఞాలు ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘ సభ్యులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవానికి ప్రభుత్వ ఆసుపత్రి దూరం

- ఈ నిర్లక్ష్యం ఎవరిది?
- రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్‌లో ఏం జరుగుతుంది?



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 17:** రామన్నపేట మండల కేంద్రంలో ఉన్న ఏరియా హాస్పిటల్ లో సెప్టెంబర్ 17 రోజున ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం జరగవలసి ఉన్నది కానీ అధికారులు మాత్రం మాకెందుకులే అన్నట్లుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 రోజున ప్రజా పాలన దినోత్సవం పేరుతో ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో జండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేయాలని జిల్లా అధికారుల ద్వారా వివిధ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ ద్వారా నోటిఫికేషన్ రిలీజ్ చేసిన యాదాద్రి జిల్లాలోని రామన్నపేట మండలంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అన్ని రకాల సిబ్బంది మాకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు అని అన్నట్లుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు అధికారుల జిల్లా అధికారి కావున ఆయన జిల్లాలో ఎక్కడైనా కార్యక్రమంలో పాల్గొనవచ్చు అధికారి చెప్తేనే నేను పని చేస్తాము అన్నట్లుగా మిగతా అధికారులు ఉన్నారు మాకెందుకులే రాష్ట్ర ప్రభుత్వం నెలనాడు మాకు జీతాలు ఇస్తే చాలు కదా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగితే ఎంత జరగకపోతే ఎంత ఆనాటి గొప్ప వారి త్యాగాలు మాకెందుకు అన్నట్లుగా వారి ధోరణి ఉన్నది ఈ నిర్లక్ష్యానికి కారకులు ఎవరు? అసలు రామనపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఏం జరుగుతున్నది రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల వైద్య అధికారులకు వారి వారి ప్రభుత్వ హాస్పిటల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేయాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ ద్వారా నోటిఫికేషన్ రిలీజ్ చేసిన మాకెందుకులే అన్నట్లుగా ఇక్కడ అధికారుల తీరు ఉన్నది ఇట్టి అంశం పైన జిల్లా అధికారులు వాస్తవాలు తెలుసుకొని జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి దూరంగా ఉన్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు**రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్ వివరణ:** మండల అధికారిగా జిల్లా అధికారి ఇచ్చిన ఆదేశాలను రామన్నపేట మండల పరిధిలో ఉన్న అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలకు సమాచారం ఇవ్వడం జరిగినది వివిధ రాజకీయ పార్టీల నాయకులకు పత్రికా రిపోర్టర్లకు అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుంది అని తప్పకుండా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరపాలనిసమాచారం ఇవ్వడం జరిగింది మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జండా ఆవిష్కరణ చేయడం జరిగింది కానీ రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరగకపోవడం గురించి తన దృష్టికి వచ్చింది అని ఇట్టి విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపినారు

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

- దొరల పాలనపై విమర్శలు
- మోడీ నాయకత్వంపై ప్రశంసలు
- మోడీ జన్మదినం సందర్భంగా బీజేపీ రక్తదాన శిబిరం
- సెప్టెంబర్ 17న నుండి అక్టోబర్ 2న వరకు సేవా పక్షోత్సవాలు
- ముఖ్య అతిథిగా లేగా రాం మోహన్ రెడ్డి హాజరు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ పస్తం),సెప్టెంబర్17:** భారతీయ జనతాపార్టీ (బిజెపి) ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక గెస్ట్‌హౌస్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాం మోహన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఈరోజు తెలంగాణకు విముక్తి లభించిన రోజని, నిజాం రజాకార్ల నిరంకుశ పాలన అంతమై ప్రజలకు స్వేచ్ఛ దొరికిందని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో దయాకర్ రావు దొర పాలన ముగిసి దాదాపు రెండేళ్లు కావస్తున్నా, దొరసాని పాలన వచ్చిందని, ప్రజలకు ఇంకా బానిస బతుకులు పోలేదని, స్వేచ్ఛ లభించలేదని విమర్శించారు. ఈ దొర-దొరసాని పాలన నుండి ప్రజలకు విముక్తి కల్పించేందుకు బిజెపి నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదానం చేసిన వారిని అభినందించారు. నరేంద్ర మోడీ జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని కొనియాడారు. ఆయన నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని, పురోగతి సాధిస్తోందని అన్నారు. కరోనా విపత్తు సమయంలో ప్రపంచం మొత్తం అతలాకుతలమైనప్పుడు, భారత్ ఇతర దేశాలకు వ్యాక్సిన్లు అందించి 'విశ్వ గురువు' స్థానంలో నిలిచిందని ప్రశంసించారు. సెప్టెంబర్ 17న మోడీ జన్మదినం నుండి అక్టోబర్ 2న గాంధీ జయంతి వరకు 'సేవా పక్షోత్సవాలు' నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, రంగు రాములు, తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, రూరల్ మండల అధ్యక్షుడు గట్టు రాంబాబు, పెదవంగర మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి, జిల్లా, మండల, వివిధ మోర్చాల బాధ్యులు కొలుపుల శంకర్, ఆలిసేరి రవిబాబు, గడల శేఖర్, ఆర్. రాజకుమార్, కాగు నవీన్, గంధం రాజు, గట్ల భరత్, నూకల నవీన్, నడిగడ్డ సందీప్, విష్ణు, మంగళపల్లి యాకయ్య, సురేష్, సుధాకర్, విజయ్ కుమార్, నడిగడ్డ ఉపేందర్, జగదీష్, వెంకటేష్, అశోక్, చలపతి రాజ్, శివ గణేష్, సంతోష్, ఉదయ్, అనసూయ, గంధం తులసి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. మదర్ వాలెంటరీ బ్లడ్ సెంటర్ వరంగల్ చైర్మన్ పాము శ్రీనివాస్, సిబ్బంది విజయ కుమారి, వినయ్ కుమార్, పాల్సన్, నరేష్, అంజనీ ప్రసాద్, రాహుల్ తదితరులు కూడా పాల్గొన్నారు.

# మానవ మనుగడకు భూమి కీలకం







- చరిత్రకు వక్ర భాష్యం చెప్పడం బిజెపి దిగజారుడుతనం
- ప్రజా పోరాటాలతోనే చారిత్రాత్మక మార్పులు
- ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి
- ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో నగరంలో భారీ ప్రదర్శన-సభ

**తొలి అక్షరం/నర్సంపేట సెప్టెంబర్ 17:** సమాజంలో మానవ అభివృద్ధికి భూమి కీలకమని అట్టి భూమిని ప్రజలందరికీ చెందకుండా కొద్ది మందే అనుభవిస్తూ మెజారిటీ ప్రజలను అణచివేస్తున్నారని ప్రజా పోరాటాలతోనే భూమి అందరికీ దక్కుతుందని చరిత్ర నిరూపించిన సత్యమని ఆ స్ఫూర్తితోనే ప్రజల్లో పోరాట చైతన్యాన్ని కల్పించి మౌలిక సదుపాయాల కల్పన కోసం ఉద్యమాలను నిర్మించాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని రైల్వే స్టేషన్ నుంచి చౌరస్తా మీదుగా చార్ బౌలీలోని నోబుల్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన బహిరంగసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ ఆనాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి భుక్తి విముక్తి కల్పించిందని ఎర్రజెండా నాయకత్వాన అనేకమంది త్యాగధనులు ముందు పీఠాలు అనేసి ప్రజలకు ధైర్యాన్ని నింపి గెరిల్లా దళాలు ఏర్పాటు చేసి దోపిడి దారులైన నైజాం రజాకార్లు, వారికి అండగా నిలిచిన ధరలు భూస్వాములు ధరలు భూస్వాములు జాగీర్దార్లు జమీందారులను ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తరిమి కొట్టిన చరిత్ర తెలంగాణ గడ్డ కు ఉందన్నారు. అలాంటి మహత్తర పోరాటాన్ని మతం రంగు పులిమి బిజెపి చరిత్రకు వక్ర భాష్యం చెపుతున్నదని ఇది వారి దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. నేటికీ ప్రజలకు భూమి దక్కని స్థితి నెలకొన్నదని అనేక పోరాటాలతో స్వరాష్ట్రం సాధించుకున్న ఫలితం శూన్యమన్నారు. మానవ మనుగడకు భూమి కీలకమని అందుకోసం శ్రమజీవులు భూమి కావాలని ఎంతకైనా తెగించి ఎర్ర జెండా పట్టుకొని పోరాడేందుకు వస్తున్నారని అలాంటి వారికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకామని ఆ దిశలో కమ్యూనిస్టు వామపక్ష సామాజిక శక్తులు ఐక్యమై బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ మతోన్మాద పాలకులకు వ్యతిరేకంగా నికరంగా నిలబడి ప్రజలకు అండగా భరోసా కల్పించే ఉద్యమాలను చేపట్టాలని అందుకు ఎం సి పి ఐ (యు) కృషి చేస్తున్నదని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి భారాలు మోపుతూ గత పాలకుల వలె పనిచేస్తున్నాయని ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకపోతే గత పాలకులకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లపు ఉపేందర్ రెడ్డి, వనం సుధాకర్ గోనె కుమారస్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి తుకారాం నాయక్ మంద రవి మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వంగల రాగసుధ యు పి ఎన్ ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు కర్ర రాజిరెడ్డి కనకం సంధ్య మాస్ సావిత్రి నగర కార్యదర్శి మాలోత్ సాగర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి యూపీఎన్ఎమ్ ఉమ్మడి అధ్యక్ష కార్యదర్శులు కొత్తకొండ రాజమౌళి చిర్రా రాజేష్ ఖన్నా జిల్లా నాయకులు కేశెట్టి సదానందం గణిపాక ఓదేలు తాటికాయల రత్నం మహబూబ్ పాషా పరిమళ గోవర్ధన్ రాజు ఐతమ్ నాగేష్ ఎగ్గని మల్లికార్జున్ నరసయ్య ప్రభాకర్ రవి సురేందర్ రమేష్ తదితరులతో పాటు వందలాదిమంది ప్రజలు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులపై విజిలెన్స్ అధికారులు పెట్టిన కేసులను ఎత్తివేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

## సీజ్ చేసిన పవర్ లూమ్స్‌ను తిరిగి పునరుద్ధరించిన అధికారులు

**తొలి అక్షరం/గంగాధర సెప్టెంబర్ 17:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం ఘర్షకుర్తి గ్రామంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపిన గర్షకుర్తి చేనేత కార్మికులు. గంగాధర మండలం గర్షకుర్తిలో గత నాలుగు రోజుల క్రితం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పవర్ లూమ్స్ పై దాడులు చేశారు. పవర్ లూమ్స్ ను సీజ్ చేసి, కలర్ బట్టలు నేస్తున్నారని నేపంతో చేనేత కార్మికుల పైన కేసులు నమోదు చేశారు. బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గర్శకుర్తి గ్రామానికి వెల్లి చేనేత కార్మికులతో మాట్లాడారు. అధికారులు అక్రమంగా తమపై కేసులు నమోదు చేశారని కార్మికులు ఎమ్మెల్యేకు వివరించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ కు ఫోనులో మాట్లాడారు. చేనేత కార్మికులపై అధికారులు పెట్టిన కేసులు ఎత్తివేయాలని, సీజ్ చేసిన పవర్ లోన్స్ తిరిగి పునరుద్ధరించాలని కోరారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో చేనేత కార్మికుల పై పెట్టిన కేసులను విజిలెన్స్ అధికారులు ఎత్తివేశారు. అంతేకాకుండా సీజ్ చేసిన పవర్ లూమ్స్ ను తిరిగి పునరుద్ధరించారు. గంటల వ్యవధిలోని తమపై పెట్టిన కేసులను ఎత్తివేయించడంతోపాటు, పవర్ లూమ్స్ తిరిగి పునరుద్ధరింపజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు గర్శకుర్తి గ్రామ చేనేత కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

